మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 18.9.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14+ 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 84 ‖ వెల (Price) రూ.6.50


పౌర్ణమి

బుధవారం, సూర్యోదయం: 6-04, సూర్యాస్తమయం: 6-15. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు భాద్రపద మాసం శుక్ల పక్షం తిథి: పౌర్ణమి ఉదయం 8-04 వరకు, తదుపరి కృష్ణ పాడ్యమి తెల్లవారుజామున 4-20 వరకు. నక్షత్రం: పూర్వాభాద్ర ఉదయం 11-00, తదుపరి ఉత్తరాభాద్ర. వర్జ్యం: రాత్రి 7-26 నుంచి రాత్రి 8-50 వరకు. రాహుకాలం: పగలు 12-09 నుంచి పగలు 1-41 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-45 నుంచి పగలు 12-34 వరకు. అమృతకాలం: తెల్లవారుజామున 3-51 నుంచి తెల్లవారుజామున 5-15 వరకు. మహాలయ పక్షారంభం.


PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


లెబనాన్, సిరియాల్లో పేజర్ల పేలుళ్లు



9 మంది హెజ్బొల్లా ఉగ్రవాదుల మృతి

2,750 మందికిపైగా తీవ్రగాయాలు

› 7

నిపుణ

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

# ఊరికి దక్షిణాన.. ఉరిమేను భూమాయ!

రాష్ట్రమంతా రియల్ ఎస్టేట్ పండుకున్నది... కానీ అక్కడ మాత్రం ఏదో అలజడి కనిపిస్తున్నది!

భూమి కొనే నాథుడేడీ అని అనేక చోట్ల రైతులు ఎదురు చూస్తున్నరు... కానీ అక్కడ మాత్రం రైతుల ఇండ్ల ముందు కార్లు బారులు తీరుతున్నయి!

అన్ని ప్రాంతాల్లో రిజిస్ట్రేషన్ ఆఫీసులు వెలవెలబోతున్నయి.. కానీ అక్కడ మాత్రం ప్రైవేటు పత్రాల మార్పిడులు పంజా విసురుతున్నయి!

తెలంగాణవ్యాప్తంగా రియల్టీ ఏజెంట్లు బేరాలు రాక లబోదిబోమంటున్నరు... కానీ అక్కడ మాత్రం ఫామ్‌హౌస్‌లలో ఒప్పందాల దందాలు సాగుతున్నయి!

## ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ ట్రేడింగ్?

అసైన్డ్ భూములకూ అగ్రిమెంట్లు కుదురుతున్నయి. లావణి పట్టాల రికార్డులు లాఘవంగా మాయమవుతున్నయి. సీలింగ్ భూములు సిత్రంగా ముడుచుకుంటున్నయి. ప్రభుత్వ భూములు పదిలంగా వివరాలు దాచుకుంటున్నయి! హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ ట్రైసిటీలో ఎఫ్‌టీఎల్, బఫర్, ప్రభుత్వ భూముల పరిరక్షణ అంటూ హడావుడి చేస్తున్న హైడ్రా, హెచ్‌ఎండీఏ, రెవెన్యూ.. ఏదీ అటువైపు కన్నెత్తి చూడటం లేదు.

ఐటీ సిటీ రాయదుర్గంలో ఆక్యుపెన్సీ లేదన్న మెట్రో రైలు, ఊరి జనమే లేని ఆ నగరానికి ఉరకలు పెడతానంటున్నది. రద్దీయే లేని చోటుకు 300 అడుగుల గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పరుగులు తీస్తుందట. రీజినల్ రింగు రోడ్డు రంగులు మార్చుకుంటుందట.కొత్త రేడియల్ రహదారులు పరుచుకుంటాయట. కనెక్టింగ్ రోడ్లు కనికట్టు చేస్తాయట! కొత్త ప్రాజెక్టుల్ని అక్కడే ప్రకటించాలని రియల్టీ కంపెనీలపై ఒత్తిళ్లు వస్తున్నయ్!!

సిటీలోఉన్న ప్రాజెక్టులు రద్దవుతున్నయ్. నూతన ప్రణాళికలు ఊపిరి పోసుకుంటున్నయ్! భూమి సిద్ధంగా ఉన్నా ఫార్మాసిటీ రద్దయింది. సిటీలో రద్దీ ఉన్నా ఎయిర్‌పోర్టు మెట్రో మార్గం మళ్లీ పోయింది. అకస్మాత్తుగా హైడ్రా అవతరించి, సిటీలో రియల్టీ డిమాండ్‌ను బుల్డోజర్లతో తొక్కించింది. వెలుగుల నగరాన్ని కాదని, ఇంకా మొ(ద)లవని సిటీకి ప్రాజెక్టుల ప్రకటనలు వెలువడుతున్నాయి. స్కిల్ వర్సిటీ, ఏఐ సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ.. ఇలా అన్నీ అక్కడికే దారి తీస్తున్నయి. ఏ మౌలిక వసతులూ లేని అచ్చోటకు పెట్టుబడుల ప్రకటనలు వెల్లువెత్తుతున్నయి.


రోజుకో కొత్త పేరుతో పెద్దల నోటి నుంచే ప్రమోషన్ యాక్టివిటీ సాగుతున్నది! జర్నలిస్టులూ ప్రమోట్ చేస్తే, అక్కడే ఇళ్లస్థలాలు ఇస్తామన్న ఎరలూ మొదలయ్యాయి. ఇంతకీ ఏమిటీ కథ!

ఆ ప్రాంతం హైదరాబాద్‌కు దక్షిణాన ఉంది. దానికిప్పటికే నాలుగు ఘనమైన పేర్లతో నామకరణం జరిగింది. రాచకొండ సిటీ!.. ఫోర్త్ సిటీ..!.. ఏఐ సిటీ!.. ఫ్యూచర్ సిటీ! పేరేదైతేనేం... తెరవెనుక ఉన్నది పెద్దలు! వందల ఎకరాలు! కోట్ల దందాలు! ఒత్తిళ్లు-ఒప్పందాలు!

నాలుగో నగరం కింద నలుగుతున్నది నిరు పేదలు. వాళ్ల భూముల్ని చెరబడుతున్నది పెద్దలు. వస్తుందో రాదో తెల్వని ఫోర్త్‌సిటీ కోసం ఫ్యూచర్‌ను కోల్పోతున్నది బడుగు రైతులు. మరి ఈ రంగులరాట్నం తిప్పుతున్నదెవరు? కాచుకుని కూర్చున్న రాబందులెవరు? ఇది అందినకాడికి అమ్ముకునిపోయే ఆర్టిఫిషియల్ బూమా? కండ్లు బైర్లు కమ్మించే అమరావతి కథా?

ఫ్యూచర్ సిటీ.. వర్తమానంపై 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనాలు నేటి నుంచి...

ప్రత్యేక కథనం 1






## రూటు మారిన ట్రిపుల్ ఆర్

- రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణభాగం అలైన్‌మెంట్‌లో మార్పు
- మాడ్గుల, మన్నెగూడ ప్రధాన కేంద్రాలుగా మారిన మ్యాప్
- ఆమనగల్ నుంచి కడ్తాల్‌కు... చేవెళ్ల నుంచి మన్నెగూడకు..
- పాతరూట్ నుంచి పలుచోట్ల పక్కకు జరిగిన అలైన్‌మెంట్
- 189 నుంచి 194కు.. 5 కిలోమీటర్ల వరకు పెరిగిన దూరం
- అలైన్‌మెంట్ మార్పుల వెనుక అసలు మతలబేమిటో..!


హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, సెప్టెంబరు 17 (నమస్తే తెలంగాణ): ఇతర పార్టీలు అధికారంలో ఉన్నప్పుడు సాంకేతిక వెసులుబాటు ప్రకారం వెళ్లే రింగు రోడ్డుకు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పూనకం వస్తుంది. అప్పటివరకు ఉన్న అలైన్‌మెంట్లు పాములు తిరిగినట్టుగా అటూ ఇటూ వంకర తిరుగుతాయి. ఇప్పుడూ అదే జరిగింది. రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) రూటు మారింది. దక్షిణ భాగంలో ఏకంగా నాలుగైదు కిలోమీటర్ల మేర రోడ్డు పెరిగింది. ఇటీవల ఓ కీలక నేత నివాసంలోనే ఈ మార్పునకు అధికారిక ముద్ర పడగా... తాము బహిరంగంగా ప్రకటించేవరకు సమాచారం బయటికి పొక్కొద్దంటూ ఆర్అండ్‌బీ అధికారులకు గట్టిగానే హెచ్చరికలు జారీ అయినట్టు తెలిసింది. పైకి ఫ్యూచర్ సిటీ కోసమేనంటూ నేతలు చెప్తున్నా.. వాస్తవం వేరే ఉన్నదని ప్రచారం జరుగుతున్నది. నానాటికీ విస్తరిస్తున్న హైదరాబాద్ మహా నగరం పరిధిలో అధునాతన రవాణా వ్యవస్థను మెరుగుపర్చేందుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే రీజినల్ రింగురోడ్డుకు అంకురార్పణ జరిగింది. కేంద్రప్రభుత్వ సహకారంతో అవుటర్ రింగు రోడ్డుకు అవతల 300 కిలోమీటర్లకు పైగా పొడవుతో ట్రిపుల్ ఆర్‌ను ప్రతిపాదించారు. ఈ మేరకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే › 2వ పేజీలో

ఈ భూదందాకు సంబంధించిన వివరాలు మీ దగ్గర ఉంటే మాకు వాట్సాప్ చేయండి **91827 77711**




తెలంగాణ ఎన్నికల కమిషనర్‌గా రాణి కుముదిని › 11

'విజిలెన్స్' కమిషనర్‌గా గోపాల్ బాధ్యతలు › 11



లీటరు పల్లినూనె రూ.170 › 11


భారీగా పెరిగిన వంటనూనె ధరలు






## సచివాలయ సౌధం సప్తముఖుడి రథం



వినాయక నిమజ్జనం సందర్భంగా జనసందోహం మధ్య ట్యాంక్‌బండ్ వద్దకు ఊరేగింపుగా వెళ్తున్న ఖైరతాబాద్ బడాగణేశ్



సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం ఆవిష్కరించడాన్ని నిరసిస్తూ మంగళవారం తెలంగాణభవన్‌లో తెలంగాణతల్లికి క్షీరాభిషేకం చేస్తున్న కేటీఆర్

## అప్పులపై తప్పుడు లెక్క



- మీ చేతగానితనాన్ని బీఆర్ఎస్‌పై రుద్దొద్దు
- రాష్ట్ర పరపతిని దిగజార్చేలా సీఎం వ్యాఖ్యలు
- ఇతర రాష్ట్రాలకు తరలిపోతున్న పరిశ్రమలు
- బీఆర్ఎస్ హయాంలో తలసరి ఆదాయంలో దేశంలోనే అగ్రస్థానంలో తెలంగాణ
- పదేండ్లలో అయిన అప్పు 4.26 లక్షల కోట్లే
- ఇకనైనా అబద్ధాలు ఆపండి: హరీశ్‌రావు

మెదక్ మున్సిపాలిటీ, సెప్టెంబర్ 17: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అప్పులపై తప్పుడు లెక్కలు చెప్తున్నారని, తన చేతగాని తనాన్ని గత ప్రభుత్వాలపై రుద్దడం సరికాదని మాజీ మంత్రి హరీశ్‌రావు అగ్రహం వ్యక్తంచేశారు. రాష్ట్రం దివాలా తీసిందంటూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పదేపదే మాట్లాడటం, రాష్ట్ర ప్రతిష్ఠను, పరపతిని దిగజార్చేలా వ్యవహరించడం దుర్మార్గమని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తన వ్యాఖ్యల ద్వారా రాష్ట్ర భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేస్తున్నారని విమర్శించారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలో మీడియాతో హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 16వ ఆర్థిక సంఘం ముందు అబద్ధాలను వల్లెవేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్రంపై రూ.6.85 లక్షల కోట్ల అప్పు ఉన్నదనే తప్పుడు ప్రచారాన్ని ఇంకెన్నిసార్లు చెప్తారని ప్రశ్నించారు. పబ్లిక్ మీటింగ్‌ల్లో, ప్రచారసభల్లో, 16వ ఆర్థిక సంఘం ముందు చివరికి ప్రజాపాలన దినోత్సవ వేదికగా అదే తొండివాదన వినిపించడం వల్ల రాష్ట్రానికి వచ్చే › 10వ పేజీలో



ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని ఎల్జీని కోరుతున్న ఆతిశీ

## ఢిల్లీ నూతన సీఎంగా ఆతిశీ

**ఆప్ శాసనసభాపక్ష నేతగా ఏకగ్రీవం..ఢిల్లీకి యంగెస్ట్ సీఎంగా రికార్డు**

**26 లేదా 27న ఆతిశీ ప్రమాణం.. పదవికి రాజీనామా చేసిన కేజ్రీవాల్**

కేజ్రీవాల్ స్థానంలో ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రిగా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు ఆతిశీని పార్టీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. ఈ నెల 26 లేదా 27న ఆమె సీఎంగా ప్రమాణం చేయనున్నట్టు సమాచారం. › 7

## చేతనైతే 420 హామీలు అమలు చెయ్

- 9 నెలలైనా రాష్ట్రంలో ఆలనా పాలనా లేదు.. ఇకనైనా పరిపాలనపై దృష్టిపెట్టు
- కేసీఆర్, బీఆర్ఎస్‌ను తిట్టడమే పనా?.. పాఠశాలల్లో చాక్‌పీస్‌లకూ పైసల్లేవ్
- కంప్యూటర్‌ను కనిపెట్టింది బాబేజ్.. దేశానికి పరిచయం చేసింది టాటా గ్రూప్
- రాజీవ్ విగ్రహం మీ ఇంట్లో పెట్టుకో.. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహం పెడుతం
- రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ విధించే పరిస్థితి.. కేటీఆర్ ఫైర్ › 3

## హైకోర్టు తీర్పుతో రేవంత్‌రెడ్డికి భయం

- అందుకే పిచ్చికూతలు కూస్తున్నడు.. ఫిరాయింపులపై మాట మార్చిందెవరు?
- కండువా కప్పినోడిది తప్పా? మాకేం సంబంధం లేదన్నోడిది తప్పా?
- ఆ ఎమ్మెల్యేలు ఎటూకాకుండా పోతరు.. జాతీయ మీడియాతో కేటీఆర్ › 3